
రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

ఇచ్చిన హామీలు అమల చేస్తున్నాం..

ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు

కాటారం, ఏప్రిల్ 4 : మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యం ఇస్తున్నట్లు ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని బీఎల్ఎం గార్డెన్స్‌లో కాటారం, మహాముత్తారం, మహదేవపూర్, మల్హార్‌రావు, పలిమెల మండలాల రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పేద ప్రజలకు వరమన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు అందించాలని, రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగులకు పరిశ్రమల స్థాపనకు దోహదపడుతుందని పూర్తిస్థాయిలో సమీక్షించి నిరుద్యోగులకు లబ్ధిచేకూర్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డి, కలెక్టర్ రాహుల్‌శర్మ, అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, పౌరసరఫరాలశాఖ అధికారి శ్రీనాథ్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం ఎంతో అవసరం

కృష్ణకాలనీ, ఏప్రిల్ 4 : ఆర్యోవంతమైన జీవితానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని ఇన్‌చార్జి డీడబ్ల్యూవో మల్లీశ్వరి, ఐసీడీఎస్ కారల్ మార్క్స్ సెక్టార్ సూపర్‌వైజర్ అరుణ అన్నారు. పోషణ అభియాన్ సీబీఈ ఈవెంట్‌లో భాగంగా శుక్రవారం జవహర్ నగర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం-1, ఎల్‌బీ నగర్ అంగన్వాడీ సెంటర్‌లో న్యూట్రిషన్ ఫుడ్‌పై పిల్లలు, తల్లులకు అవగాహన కల్పించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాలకు వారు హాజరై హ్యాండ్ వాష్‌పై పిల్లలకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే చిరుధాన్యాలను ప్రతి రోజూ తీసుకునే ఆహారంలో తినాలన్నారు. తద్వారా పోషకాలు పెరిగి ఆరోగ్యవంతంగా జీవిస్తారన్నారు. సూపర్‌వైజర్ రజిత, అంగన్‌వాడీ టీచర్లు గోనెల పద్మ, సునీత, ఆయాలు హేమలత, రమ్య పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవాలి

గణపురం, ఏప్రిల్ 4 : రాజీవ్ యువ వికాసం పథకానికి ఏప్రిల్ 14లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని వాటి కావాల్సిన పత్రాలు జతచేసి అందజేయాలని పేర్కొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE AT: GODAVARIKHANI
E.A. No. 177 of 2025
In
E.P.No. 38 of 2024
In
ARB No. 341 of 2013
Between:-
M/s.Margadarsi Chit Fund Pvt. Ltd., Ramagundam Branch ...Award Holder
AND
Mr.Koyyada Srinivas & Others ...Jdrs
NOTICE
To
Jdr No.4 KATUKA SRINIVAS, S/o. Lachaiah
R/o. H.No.,Opp: Hanuman Temple, Nadiveedi, Garepally, Mdl:Kataram J.S.Bhupalpalli Dist.
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on 12.06.2025 for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
(BY ORDER OF THE COURT)
Sd/- **S.SANJAY KUMAR**
Advocate for Award-Holder
Godavarikhani

రైతులను ఆదుకోవాలి

వెంకటాపురం(నూగూరు), ఏప్రిల్ 4 : భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. మండలకేంద్రంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో కురిసిన వర్షానికి పలు గ్రామాల్లో వేలాది ఎకరాల్లో మిర్చి వరి, మక్క జొన్న పంటలకు నష్ట వాటిల్లిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జరిగిన నష్టాన్ని సర్వే చేయించి పరిహారం అందజేయాలన్నారు. జిల్లా కార్యదర్శి సాంబశివ, వెంకట్‌రెడ్డి, దావూద్, వాసు, నర్సింహాచారి, రఘుపతి, చిట్టిబాబు, రాజేశ్, చిరంజీవి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

WANTED HOSPITAL STAFF
jobs Apply Now!
★LAB-TECHNICIANS (Exp.) OT-TECHNICIANS, MEDICAL SHOP BOYS (Exp.) & Aayammas. Cont: Guardian Hospital, Mulugu 'x' Road, Warangal. 12 to 2 pm.
NTW-496

మహిళ లకు శుభవార్త
★శ్రీ శైలి బ్యూటీ పార్లర్‌లో ప్రీ బ్యూటీషియన్ కోర్సు గవర్నమెంట్ సర్టిఫికెట్‌తో నేర్పించబడును. టైలరింగ్, మగ్గం వర్క్, మెహిందీ 5 వేలకే With సర్టిఫికెట్‌తో నేర్పబడును. సెల్: 9989060668
NTW-336920

LOST OF DOCUMENTS
★I, **RAPOLU SRILATHA, W/o. SURENDER,** R/o. 7-21, Dwarakapet, Sarwapur, Narsampet Mandal, Warangal District, Telangana State, have lost the original Sale Deed Document No. 1337/2023, Dt. 12-12-2023, and the Gift Deed Original Link Document No. 1314/2022, Dt. 05-09-2022. If anyone is found contact no. **9618766650.**
NTW-17553

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పని ప్రదేశాల్లో రక్షణ చర్యలు చేపట్టాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 4 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టే పని ప్రదేశాల్లో రక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన పలు శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు లేబర్‌ను మొబలైజ్ చేయాలన్నారు. కూలి రేటు రూ.300 నుంచి రూ.307 పెంచినట్లు చెప్పారు. మహదేవపూర్, మహాముత్తారం, పలిమెల మండలాల్లో 5 వేల మంది రైతుల భూముల్లో వెదురు పెంపకం చేపట్టేందుకు ఈ నెల 15 వరకు రైతులను ఎంపిక చేయాలని సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలు 50 శాతం మహిళా సంఘాలకు కేటాయించాలన్నారు. భూపాలపల్లి, కాటారం డివిజన్లలో మహిళా స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు ఏర్పాటుకు భూమి కేటాయింపు చేయాలని ఆదేశించారు. కాటారం డివిజన్‌లో మండల ప్రత్యేకాధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నివేదిక అందజేయాలన్నారు. అలాగే మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును ఓబీఎంఎంఎస్ పోర్టల్ లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. దరఖాస్తులు ఉచితంగా ఇవ్వాలని, ఎవరైనా డబ్బులు తీసుకుంటే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పథకం సమాచారం తెలిసేలా అన్ని ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఈ పథకానికి 4,479 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

కాటారం: వీసీలో మంత్రితో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

సన్న బియ్యం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

కాటారం : అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి సీఎస్ శాంతికుమారితో కలిసి సన్న బియ్యం పంపిణీపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాటారం తహసీల్ నుంచి కలెక్టర్ పాల్గొన్నారు. భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 277 రేషన్ షాపులు ఉన్నాయని, ఇప్పటి వరకు 2,276 మెట్రిక్ టన్నుల సన్న బియ్యలో సుమారు 88 శాతం దుకాణాలకు తరలించామని వారికి వివరించారు. మిగిలిన 277 మెట్రిక్ టన్నులు సుమారు 12 శాతం బియ్యాన్ని శనివారం వరకు రవాణా చేస్తామని తెలిపారు. ఇప్పటికే ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించామని ఎక్కడా కూడా అవకతవకలు లేకుండా సక్రమంగా నిర్ణీత సమయంలో రవాణా చేసేలా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్, పౌరసరఫరాల అధికారులు, డీలర్లతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు చెప్పారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి బియ్యం పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని మండలాలు, భూపాలపల్లి మున్సిపాలిటీలో నూతన రేషన్ కార్డుల దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారిస్తున్నామని తెలిపారు. అదనపు కలెక్టర్ల అశోక్‌కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రాములు, డీఆర్డీవో నరేశ్, పరిశ్రమల శాఖ అధికారి సిద్ధార్థ, విద్యాశాఖ అధికారి రాజేందర్, గృహ నిర్మాణ శాఖ పీడీ లోకిలాల్, ఆర్డీవో రవి, అన్ని మండలాల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

సమావేశంలో వైద్యాధికారులతో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కల్పించాలి

- 24 గంటలు సేవలందించాలి
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క
- ములుగు దవాఖాన సూపరింటెండెంట్‌పై ఆగ్రహం

ములుగురూరల్, ఏప్రిల్ 4 : వైద్యులు, సిబ్బంది రోగులతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కల్పించాలని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం ఆమె ప్రభుత్వ దవాఖానలో జిల్లాలోని వైద్యులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు. సీజనల్ వ్యాధులపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మౌలిక సదుపాయాలపై నివేదిక అందిస్తే నిధులు మంజూరు చేయిస్తానన్నారు. వైద్య సేవల్లో ములుగు జిల్లా పేరును రాష్ట్రంలోనే ముందుంజలో ఉంచాలని మంత్రి కోరారు. రాత్రి వేళల్లో దవాఖానలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని, విధుల్లో నిర్లక్ష్యం ఏమిటని కా దవాఖాన సూపరింటెండెంట్ జగదీశ్వర్‌పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మందుల కొరత, దవాఖానలోని సమస్యలను ఎప్పటికప్పుడు దృష్టికి తీసుకొస్తే నిధులు మంజూరు చేస్తానని అన్నారు.

రైతులను అన్ని విధాలా అందుకుంటాం

గోవిందరావుపేట : అకాల వర్షంతో పంట నష్టపోయిన ప్రతీ రైతును ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి సీతక్క అన్నారు. మండలంలోని కర్లపల్లి రెవెన్యూ పరిధిలోని అమృత్‌తండా, చంద్రుతండా, లక్ష్మీపురం గ్రామాల్లో శుక్రవారం ఆమె పంటలను పరిశీలించారు. తడిచిన ధాన్యాన్ని సైతం చివరి గింజ వరకు కొనుగోలు చేసే బాధ్యత తమదేనని సీతక్క అన్నారు. వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు ఫోన్‌లో వ్యవసాయ శాఖ అధికారులతో పంటలను పరిశీలింపజేసి నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా చూడాలని కోరారు. స్థానిక వ్యవసాయ అధికారులు పంట నష్టంపై సర్వే చేయాలని మంత్రి ఆదేశించడంతో ఏవో జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు టీమ్‌లుగా అధికారులు ఏర్పడి సర్వే చేశారు. ఆయా కార్యక్రమాల్లో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌లాల్, డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రవిచందర్, డీఎస్పీ రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, కిసాన్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, జెట్టి సోమయ్య, కొంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఇస్సార్‌ఖాన్, చింత క్రాంతి, సీతారామ్‌నాయక్, వైద్యులు పాల్గొన్నారు.

రాలిన మామిడి కాయలను చూపిస్తున్న రైతు

కన్నీరు మిగిల్చిన అకాల వర్షం


పొలంలో రాలిన వడ్లు

గోవిందరావుపేట, ఏప్రిల్ 4 : మండలంలో గురువారం సాయంత్రం ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షంతో రైతులకు పెద్దమొత్తంలో నష్టం వాటిల్లింది. వరి పంట నేలవాలడంతో వడ్లు రాలిపోయాయి. లక్ష్మీపురం, కర్లపల్లి, చంద్రతండా, అమృత్‌తండా గ్రామాల్లో వరి పంట తీవ్రంగా దెబ్బతిన్నది. లక్ష్మీపురం, కర్లపల్లి గ్రామాల్లో ఇండ్ల పై ఉన్న రేకులు లేచిపోవడంతో రెవెన్యూ అధికారులు నష్టాన్ని అంచనా వేశారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనాను ప్రారంభించారు. పలు గ్రామాల్లో మామిడి తోటల్లోని కాయలు రాలిపోయాయి. తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఏవో జితేందర్‌రెడ్డి, ఆర్ఐలు సుధాకర్, రాజు, ఏఈవో గోపాల్‌రెడ్డి ఉన్నారు.

వర్ష సూచనతో రైతుల ఆందోళన

మంగపేట ఏప్రిల్ 4 : వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్న వాతావరణ హెచ్చరికలతో రైతులు ఆందోళన పడుతున్నారు. కల్లాల్లో ఆరబోసిన మిరప కాయలపై రైతులు ముందు జాగ్రత్తగా టార్పాలిన్ షీట్లు, పరాదాలు కప్పారు. వరి కోతలు ప్రారంభమయ్యే సమయంలో ఇలా వాతావరణం అననుకూలంగా మారడంతో అన్నదాతలు తీవ్రంగా కలత పడుతున్నారు.

రాళ్లవాగు వద్ద నిలిచిన రాకపోకలు

వెంకటాపురం(నూగూరు), ఏప్రిల్ 4 : మండలకేంద్రం నుంచి భద్రాచలానికి వెళ్లే రోడ్డు మార్గంలో రాళ్లవాగు వద్ద ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డు కొట్టుకుపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఆర్టీసీ బస్సులను మణుగూరు, ఏటూరునాగారం మీదుగా మండల కేంద్రానికి తరలించారు. ఇతర వాహనాలు వాగుదాటి వెళ్లేందుకు వీలు లేక ఇబ్బందులు పడ్డారు.

రామప్ప ఆలయానికి 812 వసంతాలు

వెంకటాపూర్, ఏప్రిల్ 4 : ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయం నిర్మించి నేటికి 812 వసంతాలు పూర్తవుతున్నాయి. దేవాలయ ఆవరణలో శాసనం ప్రకారం రామప్ప దేవాలయం, చెరువు నిర్మాణం శాలివాహన శకం ప్రకారం శ్రీముఖ నామ సంవత్సరము, చైత్ర మాసము, శుక్ల పక్షం, అష్టమి తిథి, ఆదివారం రోజున పూర్తయిం ది. తెలుగు క్యాలెండర్ (శాలివాహన శకం) ప్రకారం 812 వసంతాలు పూర్తయ్యాయి. యునెస్కో గుర్తింపు పొందిన ప్రపంచ వారసత్వ కట్టడాల్లో ఆయా కట్టడాల పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తున్నారని, రామప్ప ఫెస్టివల్ పేరిట రామప్ప కట్టడం పూర్తయిన రోజున రామప్పలో ఉత్సవాలు నిర్వహించాలని పర్యాటకులు, గ్రామస్తులు కోరుతున్నారు.

ఎల్ ఆర్ఎస్ రాయితీపై విస్తృత ప్రచారం నిర్వహించాలి

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

కృష్ణ కాలనీ, ఏప్రిల్ 4 : ఎల్ఆర్ఎస్‌లో 25 శాతం రాయితీ, ఆస్తి పన్నులో వడ్డీపై 5శాతం రాయితీపై విస్తృతంగా ప్రచారం నిర్వహించి పన్నులు వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాయితీపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి ట్యాక్స్ వసూలు, ఎల్ఆర్ఎస్ స్కీమ్ ద్వారా 100 శాతం పన్నులు వసూలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవిలో ఎలాంటి నీటి సమస్యలు రాకుండా నిరంతరంగా పర్యవేక్షించాలని మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్, పంపు ఆపరేటర్లకు సూచించారు. సమావేశంలో మున్సిపల్ మేనేజర్ టీ రమేశ్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పీ సునీల్‌కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ రజనీకర్, టెక్నికల్ ఆఫీసర్ బీ మానస, టీపీబీవో దేవేందర్‌రెడ్డి, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక క్వారీ దందాలో కీలకంగా టీజీఎండీసీ ఉద్యోగి

డబ్బులు పంచుతున్న టీజీఎండీసీ ఉద్యోగి కిరణ్

కన్నాయిగూడెం, ఏప్రిల్ 4 : ఇసుక క్వారీ సెటిల్‌మెంట్‌కు టీజీ ఎండీసీలో పని చేస్తున్న సైట్ రిసోర్స్ అధికారి కిరణ్ కీలకంగా ఉంటూ గ్రామంలోని కొందరికి డబ్బులు పంచుతున్న వీడియో వైరల్‌గా మారింది. ఏటూరు గ్రామ పంచాయతీ పరిధిలో గోదావరి నుంచి ఇసుక తవ్వకాలు చేపట్టేందుకు నిబంధనలకు విరుద్ధంగా ఓ కాంట్రాక్టర్‌తో టీజీఎండీసీ ఉద్యోగి కుమ్మక్కై గ్రామ యువకులకు డబ్బులు పంచుతూ వారిని హెచ్చరిస్తున్నట్లుగా వీడియోలో ఉంది. కాంట్రాక్టర్‌తో చీకటి ఒప్పందం చేసుకున్న ఉద్యోగి గ్రామంలోని యువకులకు విందు ఏర్పాటు చేశారు. ఎవరూ కాంట్రాక్టర్‌ను ఇబ్బందులు పెట్టొద్దని, ఏం కావాలన్నా నన్నే అడగాలంటూ హుకుం జారీ చేయడం గమనార్హం. ఇదంతా నాలుగు రోజుల క్రితం జరిగినట్లు సమాచారం. ఈ విషయం జిల్లా స్థాయి అధికారులకు తెలిసినా పట్టించుకోలేదని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆ ఉద్యోగిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పాల్గొనాలి : అదనపు కలెక్టర్

ములుగురూరల్, ఏప్రిల్ 4 : యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వానికి సహకరిస్తూ గతంలో లాగా ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ మహేందర్‌జీ రైస్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం సివిల్ సప్లయ్ డీఎం రాంపతి, డీసీఎస్‌వో ఫైజల్ హుస్సేనీతో కలిసి రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. గత యాసంగి సీజన్‌లో కొనుగోలు ప్రక్రియ నిబంధనలు ఈ సీజన్‌లో సైతం అమలు అవుతాయని, దాని ప్రకారంగా ధాన్యం కొనుగోళ్లలో ఆటంకాలు లేకుండా రైస్ మిల్లర్లు సహకరించాలని సూచించారు. సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్, కార్యవర్గ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కూలిపోతున్న సైడ్ డ్రైనేజీ స్లాబ్

తాడ్వాయి, ఏప్రిల్ 4 : మండలకేంద్రంలోని 163వ జాతీయ రహదారి వెంట నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజీ స్లాబ్‌లు కూలిపోతున్నాయి. కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేపట్టడంతో పెచ్చులు ఊడిపోతూ, పగుళ్లు తేలుతున్నాయి. కొన్ని రోజులుగా గ్రామస్తులు పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ చేయాలని కోరుతున్నప్పటికీ సదరు కాంట్రాక్టర్, అధికారులు పట్టించుకోవడంలేదు. రెండు రోజుల క్రితం బస్టాండ్ సమీపంలో షాపుల ముందు సైడ్ డ్రైనేజీపై వేసిన స్లాబ్ చిన్నపాటి వర్షానికే కూలిపోయింది. దీంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి నాసిరకంగా పనులు చేపడుతున్న కాంట్రాక్టర్, పట్టించుకోని ఎన్‌హెచ్ అధికారులపై చర్యలు తీసుకుని పనులు నాణ్యతతో చేపట్టేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

కూలిన స్లాబ్ కాంక్రీట్‌ను తొలిగిస్తున్న కూలీలు

బోధనా నైపుణ్యం పెంచుకోవాలి : డీఈవో

గణపురం, ఏప్రిల్ 4: విద్యార్థుల ప్రగతికి ఉపాధ్యాయులు తమ బోధనా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డీఈవో రాజేందర్ అన్నారు. ఎస్ఈఆర్టీ ఆధ్వర్యంలో జిల్లాలో పదోన్నతి పొందిన హెచ్ఎం, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలతో పాటు అన్ని కేటగిరీ ఉపాధ్యాయులకు రెండు రోజుల వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం చెల్పూర్, మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. శుక్రవారం చెల్పూర్ కేంద్రాన్ని డీఈవో పరిశీలించి మాట్లాడారు. సుదీర్ఘకాలం ప్రాథమిక స్థాయిలో విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాలలో మెరుగైన బోధన అందించడానికి ఈ ఓరియంటేషన్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో ఉపాధ్యాయులు నేర్చుకున్న అంశాలను నేరుగా పాఠశాలలో అమలు చేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంవో లక్ష్మణ్, ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య, డీఆర్పీలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

వాహనాలు ఢీకొని నేతలకు గాయాలు

ములుగు, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ) : వాహనాలు ఢీకొని బీఆర్ఎస్ నాయకులకు స్వల్ప గాయాలైన సంఘటన ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. ఇంచర్ల గ్రామానికి చెందిన ఓ నాయకుడి ఇంట్లో జరుగుతున్న శుభకార్యానికి హాజరయ్యేందుకు జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ నేతలతో కలిసి వెళ్తున్న వాహనాన్ని వెనుక నుంచి మరో వాహనం ఢీకొనడంతో నాగజ్యోతితో పాటు అబ్బాపురం గ్రామానికి చెందిన మరో నాయకుడికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానిక నాయకులు వారిని చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. ప్రస్తుతం నాగజ్యోతితో పాటు గాయపడిన నాయకుడు ప్రమాదం నుంచి స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

భర్తను హత్య చేసిన కేసులో భార్య రిమాండ్

ఏటూరునాగారం, ఏప్రిల్ 4 : మండలంలోని రొయ్యూరులో భర్త మండపు సమ్మయ్యను కొట్టి చంపిన కేసులో భార్య స్వప్నను శుక్రవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు పంపించినట్లు సీఐ శ్రీనువాస్, ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. భార్యా భర్తలు రోజూ మద్యం తాగి గొడవ పడుతుండే వారని, ఈ క్రమంలో భర్తను కర్రతో తీవ్రంగా కొట్టడంతో మృతి చెందినట్లు వారు తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి స్వప్నపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వారు తెలిపారు.

ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలి

మహదేవపూర్(కాళేశ్వరం), ఏప్రిల్ 4 : మండలకేంద్రంతో పాటు గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు సిబ్బందిని, జీపీ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల సర్వే, నర్సరీలపై సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం, రేషన్ కార్డు లబ్ధిదారుల ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహించి, వివరాలు సేకరించాలని ఆదేశించారు. నర్సరీల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, మొక్కలకు సకాలంలో నీరందించాలని తెలిపారు. కూలీలకు రోజుకు రూ.300 వచ్చేలా పని కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రసాద్, జీపీ కార్యదర్శులు దామోదర్‌రెడ్డి, సత్యనారాయణ, సమ్మయ్య, మంజూర్, రమేశ్, అంజలిరెడ్డి, గాయత